

కరీంనగర్‌రూరల్: చెర్లభూత్కూర్ నుంచి తరలివస్తున్న సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు



కరీంనగర్‌రూరల్: నల్లగుంటపల్లి నుంచి తరలి వస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

# ఉప్పొంగిన అభిమానం

- బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్‌కు తరలిన పార్టీ శ్రేణులు
- గులాబీమయమైన కరీంనగర్



కరీంనగర్‌రూరల్: దుర్శేడ్ నుంచి తరలివస్తున్న మహిళలు

కరీంనగర్ రూరల్, నవంబర్ 8: కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ బుధవారం నామినేషన్ వేశారు. ఈ క్రమంలో నగరంలో భారీ ర్యాలీ తీయగా కరీంనగర్ రూరల్ మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తరలివచ్చిన వారిలో చెర్లభూత్కూర్ నుంచి సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి, ఆకుల కిరణ్, బుర్ర ప్రవీణ్‌గౌడ్, బహ్దూర్‌ఖాన్‌పేట నుంచి సర్పంచ్ తప్పట్ల భూమయ్య, చామనపల్లి నుంచి సర్పంచ్ బోగొండ లక్ష్మి, ఐలయ్య, తాళ్లపల్లి ఎల్లాగౌడ్, నల్లగుంటపల్లి నుంచి సర్పంచ్ సంతోష, కిరణ్‌కుమార్, సతీశ్, తదితరులున్నారు.

తెలంగాణచౌక్, నవంబర్ 8: నగరంలో బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. ఇందులో 32వ డివిజన్ కార్పొరేటర్ మర్రి భావన-సతీశ్, బీఆర్ఎస్ నాయకులు జంగ కొమురయ్యయాదవ్, శ్రీకాంత్, శ్రీను, నాగరాజు, శేఖర్‌తో పాటు 500 మంది మహిళలు, కార్యకర్తలు బోనాలు, బతుకమ్మలతో పాల్గొన్నారు.

### *గంగులకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ*

కొత్తపల్లి, నవంబర్ 8: కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ సందర్భంగా పార్టీ యూత్ నాయకులు భారీ బైక్ ర్యాలీ తీశారు. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు ఆధ్వర్యంలో గ్రామం నుంచి యువకులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు భారీగా నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ, తమ అభిమాన నాయకుడిని నాలుగో సారి గెలిపించుకోవడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధే గంగుల కమలాకర్ గెలుపునకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొక్కు భరత్, పండగ శ్రావణ్, రమాకాంత్, సురేశ్, తిరుపతి, సందీప్, శంకర్, సతీశ్, నవీన్, షాదుల్లా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లి: మల్కాపూర్ నుంచి బైక్ ర్యాలీగా తరలివస్తున్న యూత్ నాయకులు




బోనాలతో ర్యాలీలో పాల్గొన్న 32వ డివిజన్ కార్పొరేటర్ మర్రి భావన-సతీశ్, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు



కరీంనగర్‌రూరల్: బహ్దూర్‌ఖాన్‌పేట నుంచి తరలి వస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

# వంద శాతం పన్నులు వసూలు చేయాలి

- వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య




మాట్లాడుతున్న డీపీవో వీరబుచ్చయ్య , పక్కన ఇతర అధికారులు

కరీంనగర్ రూరల్, నవంబర్ 8: గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కరీంనగర్ రూరల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కరీంనగర్, కొత్తపల్లి, మానకొండూర్ మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య మాట్లాడుతూ, గ్రామాల్లో పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలో వసూలు చేసిన వివిధ పన్నుల వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని వీధి దీపాలు, నీటి సరఫరాకు సంబంధించిన కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మానకొండూర్, కరీంనగర్, కొత్తపల్లి మండలాల పంచాయతీ అధికారులు రాజేశ్వర్‌రావు, జగన్‌మోహన్‌రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి లత, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఎస్‌బీఎం టీం సభ్యులు కిషన్ స్వామి, రమేశ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో కొటేషన్లకు ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, నవంబర్ 8: నగరంలోని జడ్పీ క్వార్టర్స్ ఆవరణలోని అయ్యప్ప ఆలయంలో దీక్షాపరులకు పలు కార్యక్రమాలు చేపట్టడానికి ఆసక్తి గల వారిని నుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఈవో కొన్న కాంతారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా, దీక్షా సమయంలో అన్నదానం, టీ, అల్పాహారం ఏర్పాటు చేయడం, పాలు, పెరుగు, నెయ్యి సరఫరాకు కొటేషన్లను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల వారు ఆలయంలో సంప్రదించాలని సూచించారు.

## బాలల హక్కుల వారోత్సవాలు ప్రారంభం

కలెక్టరేట్, నవంబర్ 8: మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బాలల హక్కుల వారోత్సవాలు ప్రారంభించారు. వారోత్సవాలను జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి ప్రారంభించగా, ఇండోర్ గేమ్స్, పెయింటింగ్, డ్రాయింగ్, మ్యూజిక్, తదితర ఆటలు చిన్నారులకు నిర్వహించారు. అనంతరం శిశు గృహలో ఇద్దరు చిన్నారులకు నామకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 14వ తేదీ వరకు జరిగే వారోత్సవాలు ఆట, పాటల మధ్య కొనసాగుతాయని డీడబ్ల్యూవో తెలిపారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు కళింగ శేఖర్, రాధ, అర్చన, సీనియర్ అసిస్టెంట్ రాధిక, ఈవో మమత, డీసీపీవో శాంత, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, బాలసదనం సూపరింటెండెంట్ సంతోషి, శిశుగృహ మేనేజర్ తేజస్విని, పుష్పలత, సాయికిరణ్, ప్రియాంక, ఏఎన్ఎం రమ, కౌన్సెలర్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు సత్కారం



ఉత్తమ ఉద్యోగులతో డిపో-2 మేనేజర్ మల్లయ్య

తెలంగాణచౌక్, నవంబర్ 8: అక్టోబర్ నెలలో ఉత్తమ సేవలందించిన ఆర్టీసీ డిపో-2 ఉద్యోగులను బుధవారం డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డిపో మేనేజర్ మల్లయ్య శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ, ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. సంస్థ ఆర్థికాభివృద్ధిలో ఉద్యోగుల సేవలు కీలకమన్నారు. ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పని చేసి గుర్తింపు పొందాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగుల్లో కేసీ సాగర్, రాజన్న, అశోక్‌రావు, శంకరయ్య, వినోద ఉన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ కమల, సిబ్బంది శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## టెండర్లకు ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, నవంబర్ 8: జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 18 నుంచి ఏడాది పాటు టెంకాయలు, వాహన పూజలు, పూజా సామగ్రి అమ్ముకునేందుకు బహిరంగ వేలంలో భాగంగా టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఈవో ఉడుతల వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వివరాలకు ఆలయంలో సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు అభినందన

కొత్తపల్లి, నవంబర్ 8: జాతీయ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సరిత రెడ్డి తెలిపారు. మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన పోటీల్లో అజ్మతున్నీసా, హర్షిక అద్వితీయ ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, పేపరు కప్పులకు ప్రత్యామ్నాయంగా కొబ్బరి చిప్పలతో వస్తువులను తయారు చేసి అద్భుతంగా ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.




విద్యార్థులను అభినందిస్తున్న మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి